GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్యు సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 12-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# సింగరేణిని 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి స్థాయికి పెంచుదాం

- ఉద్యోగులు, అధికారులపై విచారణలు కాలపరిమితిలో పూర్తి
- త్వరలో గనుల వేలంలో 10 బొగ్గు బ్లాక్ల సాధనకు ప్రయత్నాలు
- అధికారైన, కార్మికుడైన 8 గంటలు కచ్చితంగా పనిచేయాలి
- ప్రమాద రహిత సింగరేణి ధ్యేయంగా పనిచేయాలి



2లో

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** గతానికి భిన్నంగా ఈసారి గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక, అధికార సంఘాలతో జరిగిన నిర్మాణాత్మక సమావేశాలు ప్రశాంతంగా , నిర్మాణాత్మక సూచనలతో, సలహాలతో హుందాగా జరిగాయని, కార్మిక సంఘాలు సూచించిన అన్ని సమస్యల పైన కూలంకషంగా చర్చించి సానుకూలంగా నిర్ణయాలు తీసుకుంటామని సీఎండీ ఎన్ బలరామ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు, అధికారుల సంఘం ప్రతినిధులతో 38వ సంయుక్త సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. కార్మిక సంఘాలు సూచించిన విధంగా మెడికల్ అటెండెన్స్ నిబంధనలను సరళతరం చేస్తామని, కార్మికులకు, అధికారులకు రావాల్సిన పదోన్నతుల్లో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఒకవేళ ఉద్యోగులకు, అధికారులకు ఛార్జ్షీట్లు జారీ అయిన పక్షంలో

## అదృశ్యం అవుతున్న అటవీ సంపద

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** చర్ల మండలంలో చర్ల రేంజి పరిధిలోని తిప్పాపురం సెక్షన్ పెదముసిలేరు బీట్ లో పెదముసిలేరు నుంచి బత్తినపల్లి వెళ్ళే ప్రధాన రహదారి పక్కనే గల టేకు చెట్ల ప్లాంటేషన్ లో చెట్లు నరికి దుంగలను కలప స్మగ్లర్లు మాయం చేశారు.టేకు దుంగలను మాయం చేసిన విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు ఆరాతీస్తున్నట్లు తెలిపారు. మూడు టేకు చెట్లు నరికిన ఘటన పై కేసు పెట్టామని తెలిపారు.చర్ల మండలం లోని సుబ్బంపేట,పెద్దిపల్లి గోదావరి ఫెర్రిపాయింట్లు కలప అక్రమ రవాణా కు అడ్డాగా మారాయి. ఇటీవల సుబ్బంపేట గోదావరి పడవ రేపు నుంచి పినపాక మండలానికి తరలించేందుకు సిద్ధంగా ఉన్న రెండు లక్షల విలువ చేసే 11 దుంగలను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకుని, ట్రాక్టర్ ను సీజ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అటవీ శాఖకు సంబంధించిన అధికారులు పర్యవేక్షణ చేయాలని అటవీ సంపదని కాపాడాలని కలపను దొంగిలిస్తున్న దుండగులపై తగిన చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.




## జూబ్లీహిల్స్‌లో 48 శాతం పోలింగ్!

- పలుచోట్ల వివాదాలు, ఘర్షణలు
- నిర్వహణలో యంత్రాంగం విఫలం
- 14న కౌంటింగ్ ఎన్నిక ఫలితాలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికలో మంగళవారం జరిగిన పోలింగ్ చెదురుమదురు ఘటనలు, ఉద్రిక్తతల మధ్య ముగిసింది. అధికార పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పలు చోట్ల ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పలు చోట్ల స్వల్ప వివాదాలు చోటు చేసుకున్నాయి. పోలీసులు కొన్ని చోట్ల ప్రతిపక్ష

2లో





# రైతులకు అందుబాటులో ఉన్న మిల్లుల్లో జిన్నింగ్ అయ్యే విధంగా చర్యల తీసుకోవాలి

**ఎల్ -1 ఎల్ -2 ఎల్ -3... కేటగిరీలను ఎత్తివేయాలి**

**ఎకరాకు ఏడు క్వింటాళ్ల ఆంక్షలు ఎత్తివేయాలి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పత్తి కొనుగోళ్ళ లో కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అవలంబిస్తున్న నిబంధనలను సడలించి మొత్తం మిల్లులలో జిన్నింగ్ అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, పత్తి మిల్లు యజమానులు నాగుల వెంకటేశ్వర్లు రఘు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని జిన్నింగ్ మిల్లులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ఏ మిల్లులోనైనా పత్తిని దూది, గింజలు గా ,వేరు చేసేందుకు సిసిఐ చెల్లిస్తున్న మొత్తం ఒక బెల్ కు రూ.1,440 అని ఇదే ధరతో అన్ని మిల్లులలో మిల్లింగ్ చేస్తున్నప్పుడు ఎల్ -1 ఎల్ -2 ఎల్- 3 అంటూ విభజన ఎందుకని ప్రశ్నించారు. ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయాన్ని విరమించుకోవాలని రైతులు కోరారు. పత్తిలో ప్రేమ శాతం 8 నుంచి 12 శాతం కంటే ఎక్కువ ఉంటే కొనమని సీసీఐ స్పష్టం చేయడం రైతులను ఇబ్బందుల్లోకి నెట్టడమే అన్నారు. కపాస్ కిసాన్ యాప్ తో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామీణ రైతులలో చాలామందికి స్మార్ట్ ఫోన్లు లేవు అందువల్ల యాప్ లో నమోదు చేయలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తి మిల్లు యజమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో 48 శాతం పోలింగ్!

బీఆర్ఎస్ శ్రేణులపై తమ లాఠీలను ప్రయోగించారు. దీంతో ఆ పార్టీ నేతలు పలు చోట్ల ఆందోళనకు దిగారు. ఈ ఉప ఎన్నికలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం పోలింగ్ సమయాన్ని సాయంత్రం ఆరు గంటల వరకు పెంచినా ఆశించిన స్థాయిలో ఓటర్లు కేంద్రాల వద్దకు తరలిరాలేదు.రాత్రి 9.00 గంటలకు అందిన సమాచారం మేరకు 48.47 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తుది పోలింగ్ శాతం బుధవారం వెలువడే అవకాశం ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 47.49 శాతం పోలింగ్ నమోదైంది. ఉప ఎన్నిక పోలింగ్ సరళిని ఉన్నతాధికారులు వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు. దేశంలో తొలిసారిగా పోలింగ్ కేంద్రాలపై డ్రోన్ల ద్వారా నిఘా పెట్టిన విధానంపై ఎంతో గొప్పగా చెప్పిన అధికారులు%ఔ%ఆచరణలో ఘోరంగా విఫలమయ్యారు. డబ్బుల పంపిణీ మొదలు పోలింగ్ కేంద్రాల వద్ద అధికార పార్టీ ఆగడాలకు చెక్ పెట్టలేకపోయారు. దాదాపు 11 చోట్ల ఈవీఎంలు మొరాయించాయి. పోలింగ్ ముగిసిన వెంటనే ఈవీఎంలను యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపరిచారు. స్ట్రాంగ్ రూము వద్ద మూడంచెల సాయుధ పోలీసు బలగాలతో భద్రతా చర్యలు చేపట్టారు. ఈ నెల 14న శుక్రవారం ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# మైనార్టీ గురుకులంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్.నవంబర్ 11. క్రైమ్ మిర్రర్ :** దేశ భవిష్యత్తును రూపొందించడంలో, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో విద్య ముఖ్య భూమిక పోషిస్తుందని జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ ఎండి హమీద్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలం, అంకిరెడ్డి గూడెం గ్రామ పరిధిలోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో జాతీయ విద్య దినోత్సవాన్ని పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విజిలెన్స్ అధికారి ఎండి హమీద్, మోటివేషనల్ స్పీకర్ ఎండి యూసఫ్, స్థానిక నాయకులు ఎండి గౌస్ పాల్గొని భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం, అలాగే జాతీయ విద్య దినోత్సవంను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నైపుణ్యంతో కూడిన చదువుల ద్వారానే మానవాభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చాలాకాలం పని చేశారని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఆయన విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. అబుల్ కలాం




జయంతిని పురస్కరించుకొని మన దేశంలో ఏటా నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేలా చూడటం, దేశ ప్రగతి వ్యక్తిగత శ్రేయస్సులో చదువు పోషించే పాత్ర గురించి అవగాహన కల్పించడం ఈరోజు ముఖ్య ఉద్దేశమని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ బాలకృష్ణ, తెలుగు అధ్యాపకుడు బి వెంకటేష్, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కరాటే పోటీలలో సత్తా చాటిన గాంధీజీ విద్యార్థులు

**చండూరు, క్రైమ్ మిర్రర్: :** నల్లగొండ ఇండోర్ స్టేడియంలో 69వ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ -14, అండర్ -17 బాల బాలికల కరాటే పోటీలలో స్థానిక గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ కరాటే పోటీలకు ఎంపికైన సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థలలో మంగళవారం ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకన్న గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొని విద్యార్థులను శాలువాలు, మెమొంటోలతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం విద్యార్థులు ముఖ్యంగా బాలికలు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందడం చాలా అవసరం అన్నారు. రాష్ట్ర స్థాయిలోనూ విద్యార్థులు ప్రతిభ చూపి, జాతీయ స్థాయికి వెళ్లి విజయం సాధించి చదివిన పాఠశాలకు, పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. సైబర్ క్రైమ్, రోడ్డు భద్రత, మహిళల భద్రతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన వారిలో ఎం. శ్రీనిధి (అండర్ -17), గోపీలత (అండర్-17) ఎం చక్రధర్ (అండర్-14)లు,అదేవిధంగా సిల్వర్ మెడల్ సాధించిన



టి.అన్నవరం (అండర్-17) సి.హెచ్. విష్ణు (అండర్-17) పి.సహస్ర (అండర్-14) లు సన్మానం పొందిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కరాటే కోచ్ శ్రీధర్ సాగర్,ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, పిఈటి సాయిరాం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణిని 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి స్థాయికి పెంచుదాం

నిర్ణీత వ్యవధిలో వాటిపై విచారణను పూర్తి చేసేలా చూస్తామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ మరియు రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్ లు సూచించిన అనేక సమస్యలపై, సూచనలపై సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందించారు. సంస్థ ప్రగతి పైన భవిష్యత్తు ప్రణాళికలను ఎంతో ఉద్వేగంగా వివరించారు. గతంలో బొగ్గు బ్లాకుల వేలం పాటలో పాల్గొనకపోవడం వల్ల కొత్త బ్లాకులను చేపట్టలేకపోయామని, త్వరలో జరగనున్న సుమారు 100కు పైగా బొగ్గు బ్లాకుల వేలం పాటలో పాల్గొని లాభసాటిగా ఉండే కనీసం 10 బొగ్గు బ్లాకులను కచ్చితంగా సాధిస్తామన్న నమ్మకం ఉందన్నారు. ఈ విధంగా సింగరేణి సంస్థను 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి సంస్థగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని, ఇందుకు కార్మిక సంఘాలు పూర్తి సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా పని సంస్కృతి మెరుగుపడాలని పునరుద్ఘాటించారు. అధికారులు గానీ కార్మికులు గానీ షిఫ్ట్ లోని ఎనిమిది గంటల సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేస్తేనే సంస్థకు మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడే రక్షణపై చర్చించడం కాదు.. నిరంతంర రక్షణ నియమాలు పాటిస్తూ పనిచేయాలన్నారు. గత ఏడాది కాలంగా రక్షణ పెంపుదలకు తీసుకున్న చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయన్నారు. సింగరేణిని శూన్య ప్రమాద కంపెనీగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. బొగ్గు మార్కెట్లో నిలబడటానికి, వినియోగదారులను మనతో ఉంచుకోవడానికి ఇటీవలనే బొగ్గు ధరను దాదాపు వెయ్యి రూపాయల వరకు తగ్గించడం జరిగిందని, నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. కార్మిక సంఘాలు ఈ అంశాలపై కూడా దృష్టి సారించి తమ వంతుగా సహకరించాలని, కార్మికుల్ని చైతన్య పరచాలని ఆయన పిలుపునిచ్చారు కవలం బొగ్గు ఆధారిత కంపెనీగా మాత్రమే కాకుండా బహుళ వ్యాపార విస్తరణ చర్యలను సింగరేణి చేపడుతుందని ఆయన వివరించారు. ముఖ్యంగా కీలక ఖనిజాలకు రానున్న కాలంలో మంచి డిమాండ్ ఉండబోతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని కీలక ఖనిజ అన్వేషణ, ఉత్పత్తి కోసం ప్రముఖ జాతీయస్థాయి పరిశోధన సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నట్లు వివరించారు. దేశంలోని 10 రాష్ట్రాల్లో సింగరేణి కార్యకలాపాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ వివరించారు.



# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం

- కేఎన్ ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి( ఆమనగల్లు):** స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని కేఎన్ఆర్ సేవాదళంవ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, మండల జేఏసీ అధ్యక్షులు అవ్వారి శివలింగం, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరీమ్, సంచార జాతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసల పరమేష్, ఆమనగల్లు మండల ఉపాధ్యక్షులు సూదిని కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కండె సాయి, పెయింటర్ సంఘం అధ్యక్షులు మహేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య పోరాటంలో పోషించిన కీలక భూమికను వివరించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన త్యాగాలను, పోరాట పటిమను నవ సమాజానికి తెలిసేలా చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖలీమ్, ఇమ్రాన్, శీను, తదితరులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలల్లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సి డి పిఓ లావణ్య కుమారి బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ప్రైవేటు స్కూల్ లో న్యూ లిటిల్ ఫ్లవర్ మరియు గ్రీన్ గ్రో స్కూల్లో నిర్వహించడం జరిగింది . ఆడపిల్లను పుట్టనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్దాం శీర్షిక పైన నలగొండ జిల్లాలో ఆడపిల్లలపై అమ్మకాలు ఎక్కువగా జరగడం శిశు విక్రయాలు ఎక్కువగా జరగడం బాల్య వివాహాలు ఎక్కువ ఆడపిల్లలపై వివక్షత చూపడం ఆడపిల్లలపై అత్యాచారాలు ఎక్కువ జరగడం ముత్యాలమ్మ గూడెం లో సమ్ ఏరియాలో ఆడపిల్లల అమ్మకాలపై మరియు శిశువిక్రయాలపై బాల్యవివాహాలు చేయొద్దని ప్రతి తల్లిదండ్రులకు వివరించడం జరిగింది . శిశు విక్రయాలు జరిగిన ఎడల అక్రమ దత్తత తీసుకున్న ఎడల మూడు నుంచి నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని ఆడపిల్లకు ఆపద వస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ ను 1098 సంప్రదించాలని చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రీన్ గ్రో స్కూలు యాజమాన్యం సిడిపిఓ మేడం లావణ్య సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎ సి డి పి ఓ వెంకటమ్మ న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రకాష్ గ్రీన్ గ్రో స్కూల్ ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి స్కూల్ టీచర్స్ విద్యార్థులు అంగన్వాడి టీచర్ దాడి అరుణ అపర్ణ బుజ్జమ్మ మమత తదితరులు పాల్గొన్నారు




# రైతులకు ఇబ్బంది లేకుండా పత్తి కొనుగోళ్లు జరగాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామ శివారులో ఉన్న బాలాజీ జిన్నింగ్ మిల్లును నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. అకాల వర్షాల వలన ప్రస్తుత పత్తి కొనుగోలు సీజన్‌కు సంబంధించిన ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని, రైతులకు సరైన మద్దతు ధర (ఎంఎస్‌పి) చెల్లింపులో పారదర్శకత ఉండాలని ఆయన పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద తగిన సౌకర్యాలు కల్పించడంతో పాటు తూకం, చెల్లింపు ప్రక్రియలను సక్రమంగా నిర్వహించాలన్నారు. మద్దతు ధరలకు పత్తి కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు అన్ని సదుపాయాలు అందేలా చూడాలని ఆయన సూచించారు. సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు మరియు సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పత్తి కొనుగోలు



ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, పారదర్శకంగా, వేగంగా కొనుగోలు ప్రక్రియ సాగేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు సూచించారు. సీసీఐ అధికారులు మరియు మిల్లుల యజమానులు రైతులకు తగిన మద్దతు ధర చెల్లించడం, తేమ శాతం పరిశీలనలో నిబంధనలు పాటించడం, బరువు తూకం పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, జిన్నింగ్ మిల్లు అధికారులు తదితరులు ఉన్నారు.

# బస్వాపూర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కొరకు వెంటనే రూ. 500 కోట్ల నిధులు విడుదల చేయాలి

- నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలి
- బస్వాపూర్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపుతో ఉంది
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య

**భువనగిరి, నవంబర్ 11(క్రైమ్ మిర్రర్):** నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రాజెక్టు ప్రతిపాదన పెట్టి బిఆర్ఎస్ ప్రభుత్వంలో పనులు ప్రారంభించి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నేటికీ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం పాలకులు అలసత్వానికి నిదర్శనం అని ప్రాజెక్టును పూర్తి చేయడంలో గతంలో ఉన్న ఇప్పుడు ఉన్న పాలకులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య విమర్శించినారు. ఇప్పటికైనా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కొరకు వెంటనే రూ. 500 కోట్లు నిధులు విడుదల చేసి, నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు కోరినారు. మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్వాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను పరిశీలన రిజర్వాయర్లో భూములు గ్రామాలు కోల్పోతున్న బస్వాపురం రైతులతో, లప్పనాయక్ తండా, తిమ్మాపురం, చౌక్లనాయక్ తండా నిర్వాసితులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించిన అనంతరం ప్రాజెక్టు పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరయ్య పాల్గొని మాట్లాడుతూ మొదటి నుంచి సిపిఎం పార్టీ రాష్ట్రంలో చిన్న చిన్న ప్రాజెక్టులు తక్కువ ఖర్చుతో పూర్తి చేయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వంకు పలుమార్లు చెప్పిన పట్టించుకోక అనేక ప్రాజెక్టులను అసంపూర్తిగాని వదిలేసి గద్దె దిగిందని, ప్రస్తుతం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చిన్న ప్రాజెక్టుల విషయంలో అదే దిశగా అడుగులు వేస్తుందని విమర్శించారు. కేవలం 500 కోట్ల రూపాయల కేటాయిస్తే బస్వాపురం ప్రాజెక్టు పూర్తయి వేలాది ఎకరాల సాగులోకి వస్తుందని దానితో రైతులకు వ్యవసాయ కూలీలకు వృత్తిదారులకు ఉపాధి దొరుకుతుందని తెలియజేశారు. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణం కోసం, నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఒక ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టును మరొక ప్రభుత్వం పూర్తి చేయడంలో విముఖత వ్యక్తం చేస్తున్నాయి విమర్శించారు. బస్వాపురం ప్రాజెక్టు 2009 సంవత్సరంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయగా, బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 90% ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యిందని అధికారులు చెబుతున్న ఎందుకు నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం, రైతులకు సాగునీరు అందించడం లేదని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మూసి నది కాలుష్యం నుండి ఈ ప్రాంతం కొంతవరకన్న ఉపశమనం లభిస్తుంది



తెలిపారు. నిర్వాసిత గ్రామమైన చౌక్లానాయక్ తండకు సంబంధించి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. సుమారు పదహారు సంవత్సరాల నుంచి ప్రాజెక్టు పనులు ప్రారంభమైన ఇంతవరకు ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రాజెక్టు నిర్మాణం కోసం, నిర్వాసితుల సమస్యల పైన ప్రభుత్వము వెంటనే స్పందించాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులతో పెద్ద ఎత్తున పోరాటాలు, ఆందోళనలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నర్సింహ, సిర్పంగి స్వామి, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, మద్దేపురం రాజు, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, బస్వాపురం శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, మండల, పట్టణ కమిటీ సభ్యులు మధ్యపురం బాల నరసింహ, మోట ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, లక్ష్మీ నరసయ్య, కల్లూరి నాగమణి, వల్దాస్ అంజయ్య, ప్రజా సంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, వడ్డేబోయిన వెంకటేష్, దయ్యాల మల్లేశం, మాటూరి కవిత, నరాల చంద్రయ్య, యండి బాబు, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ ఊపిరి ఆగెనా..!!

బాలు కత్తుల



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 11(క్రైమ్ మిర్రర్):** ప్రతిభ ఉండాలే గాని చదువు అబ్బుకున్న మేలే.. ప్రతిభ ఉంటే ప్రపంచమే పట్టం కడుతుంది అబ్బురపోయేలా విజయం నిలబెడుతుంది నంది అవార్డు గ్రహీత డాక్టర్ అందెశ్రీ విషయంలో రుజువయింది తెలంగాణ ఉద్యమకారుడిగా లోకకవిగా సామాజికవేతగా వాగ్గేయకారుడిగా ప్రజా గాయకుడిగా అక్షరం ముక్క రాకపోయినా అందనంత ఎత్తుకు ఎదిగిన అందెశ్రీ తెలంగాణ భాష యాస మూస కోసం పరితపించిన యోగి తెలంగాణ జాతీయ గీతాన్ని రచించిన జాతిరత్నం తెలంగాణ మలిదశ ఉద్యమంలో విరబోసిన తేజం మానవత్వం మంటగలుస్తుంటే ముసుగు తెరలను తట్టి లేపిన అక్షరజ్ఞాని అందెశ్రీ కలం జనహితం సమాజ హితమే తప్ప ప్రతిపక్షపాతం కాదు మట్టితో దోస్తానం అక్షరజ్ఞాన ప్రస్థానం పశువుల కాపరిగా సాహిత్యమే తన ఊపిరిగా సాహిత్య జిజ్ఞాస అందెశ్రీ జీవన గమనం మీ ఊపిరి ఆగిన గొంతుక ఆగిన జనం గుండెల్లో మీ పాట సజీవంగా వర్ధిల్లుతుంది

## కార్తీక మాసంలో దీపాన్ని వెలిగించడం వలన మనలోని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదింప చేస్తుంది

✦ కూకట్ పల్లి జనసేన పార్టీ అధ్యక్షులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

**కూకట్ పల్లి, నవంబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** కార్తీక మాసం పవిత్రమైన మూడవ సోమవారం సందర్భంగా సోమవారం సాయంత్రం ఏ.వి.బి.పురం లోని శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ నారాయణ, కాలనీ ప్రెసిడెంట్ సింహాద్రి ఆహ్వానం మేరకు ఆధ్యాత్మిక వాతావరణంలో ఆకాశ దీపం వెలిగించే మహోత్సవ కార్యక్రమమునికి కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ప్రేమ కుమార్ ముఖ్య అతిధిగా హాజరైయారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ "కార్తీక మాసం అనేది భక్తి, శాంతి, సేవలకు ప్రతీక అని అన్నారు. ఈ నెలలో దీపం వెలిగించడం మనలోని అజ్ఞానాన్ని తొలగించి, జ్ఞానాన్ని ప్రసరింపజేస్తుంది. సమాజంలో సాత్వికత, శుభతను పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం," అని అన్నారు. తదనంతరం దేవస్థాన కమిటీ సభ్యులు పెద్దలు ప్రేమ కుమార్ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, శివ శంకర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, దేవాలయ కమిటీ సభ్యులు గోవింద్, ప్రసాద్, జైరామ్, అనంత్, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు



# క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

✦ కలెక్టర్ బాదావత్ సంతోష్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని క్రీడాకారులు స్నేహపూర్వకంగా క్రీడల్లో రాణించాలని. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి నల్గొండ జిల్లాల తెలంగాణ గిరిజన ఆశ్రమ, గిరిజన సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 6వ గిరిజన జోనల్ స్థాయి క్రీడలను గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు, అనంతరం కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలు కేవలం పోటీలు గెలవడం లేదా బహుమతులు అందుకోవడం కోసం కాకుండా, జీవితంలో క్రమశిక్షణతో ముందుకు సాగేందుకు ప్రేరణగా ఉండాలని సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడలను కేవలం పాఠశాల స్థాయిలో మాత్రమే పరిమితం చేయకుండా, భవిష్యత్తులో కూడా క్రమంగా కొనసాగించాలని సూచించారు. క్రీడలు జీవితంలో ఎంతో ముఖ్యమైన భాగమని, అవి విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహనం, జట్టు భావన వంటి విలువలను పెంపొంది స్తాయని ఆయన వివరించారు. క్రీడాభ్యాసం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని, క్రీడల్లో గెలిచినా ఓడినా సమానమేనని, ఓటమి అనేది విజయానికి నాంది అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి స్నేహభావాన్ని అలవర్చు కుంటూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. నేడు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపిక క్రీడలను అట్టహాసంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. క్రీడల్లో ఓటమిని ఒక పాఠంగా తీసుకుని, మరింత సాధన చేసి విజయాన్ని సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, తహసీల్దార్ ఇబ్రహీం, పాఠశాల ప్రిన్సిపల్ వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్, పీఈటీలు, క్రీడా కారులు, పేరెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్ - జేఏసీ చైర్మన్ మంద రంజిత్ కుమార్ కి డాక్టరేట్ డిగ్రీ ప్రదానం







## కృషికి ప్రతీకగా మరో మైలురాయి

**కూకట్ పల్లి, నవంబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలోని అగ్ర సాంకేతిక విద్యాసంస్థ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) నుండి ఎనర్జీ సిస్టమ్స్ విభాగంలో డాక్టరేట్ డిగ్రీను మంద రంజిత్ కుమార్ 2025 నవంబర్ 11న పొందడం గర్వకారణం. డిజైన్ అండ్ ఎనాలిసిస్ అఫ్ ఎస్ పి వి సిస్టమ్స్ %టశీతీ% హయ్యర్ ఎలక్ట్రికల్ ఔటపుట్ విత్ డిఫరెంట్ ఎంపీపీటీ టెక్నిక్స్" అనే అంశంపై ఆయన విలువైన పరిశోధన చేశారు. ఈ పరిశోధనను విశ్వవిద్యాలయ రెక్టర్ డా. కె. విజయ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. మంద రంజిత్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలురుపాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాల (జడ్పీహెచ్ఎస్) లో ప్రాథమిక విద్యనభ్యసించి, 10వ తరగతిలో మండలంలో రెండవ ర్యాంక్ సాధించారు. తరువాత కొత్తగూడెం నలందా జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు 920 మార్కులు సాధించి, ఎంసెట్ ద్వారా పాల్వంచాలోని ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈఈఈ (ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్) శాఖలో బి.టెక్ సీటు పొందారు. బి.టెక్ సమయంలోనే ఆల్ ఇండియా గేట్ పరీక్షలో అద్భుత ర్యాంక్ సాధించి, జేఎన్‌టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో ఎం.టెక్ సీటు పొందారు. ఎం.టెక్‌ను జేఎన్‌టీయూహ్‌లో విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం, మళ్లీ ఆల్ ఇండియా గేట్ ర్యాంక్ ఆధారంగా జేఎన్‌టీయూహ్‌లోనే పీహెచ్.డి ప్రవేశం పొందడం ఆయన విద్యా ప్రయాణంలో మరో గొప్ప ఘట్టంగా నిలిచింది. విద్యార్థి జీవితంలో ఆయన కేవలం విద్యార్థిగా మాత్రమే కాకుండా విద్యార్థి నాయకుడిగా ఎదిగి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలిచారు. విశ్వవిద్యాలయంలోని టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ, జేఎన్‌టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా విలువైన సేవలు అందించారు. తదుపరి, ఆయన జేఎన్‌టీయూహెచ్ జేఏసీ చైర్మన్ పదవికి కూడా నియమితులయ్యారు. విద్యార్థి ఉద్యమాలతో పాటు తన పరిశోధనలో కూడా పట్టుదలతో కొనసాగి, నేడు డాక్టరేట్ డిగ్రీ సాధించడం ఆయన కృషి, క్రమశిక్షణ, అంకితభావానికి ప్రతీక. అంతేకాకుండా మంద రంజిత్ కుమార్ ఒకే కమ్యూనిటీతో కాకుండా అన్ని కమ్యూనిటీలతోనూ మంచినడవడి, పరస్పర గౌరవభావం కొనసాగిస్తూ,తన పుట్టిన కమ్యూనిటీకి న్యాయం జరిగేలా అనేక పోరాటాలు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలతో సమానమైన సంబంధాలు కొనసాగిస్తూ, ఐక్యత, సామాజిక సమానత్వం కోసం తనదైన రీతిలో కృషి చేస్తున్నారు. తన విద్యా ప్రయాణం మాత్రమే కాదు, సమాజం పట్ల కూడా ఆయనకు ఉన్న నిబద్ధత ప్రశంసనీయం. తన మాల కమ్యూనిటీ అభ్యున్నతి కోసం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి, సమాజ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. జేఎన్‌టీయూహెచ్ జేఏసీ కమిటీ, మాల మహానాడు రాష్ట్ర కమిటీ తరఫున మంద రంజిత్ కుమార్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులోఇంకా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సైబరాబాద్ సీపీ

## కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా రియల్‌టైమ్ మానిటరింగ్



**బాలానగర్, నవంబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో, ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ సరళిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్, పకడ్బందీగా పర్యవేక్షించారు. మంగళవారం సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని శాస్త్రి నగర్, బంజారా నగర్, ఛత్రపతి శివాజీ నగర్, ఓల్డ్ సుల్తాన్పూర్, ప్రేమ్ నగర్లలో ఉన్న పలు పోలింగ్ కేంద్రాలను ఆయన స్వయంగా సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అంతేకాకుండా, సైబరాబాద్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాల వద్దకు అమర్చిన 19 సీసీటీవీల ద్వారా రియల్ టైమ్ లొకేషన్ వ్యవస్థతో ఎప్పటికప్పుడు పోలింగ్ సరళి పనితీరును సీపీ మొహంతి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీపీ మొహంతి మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో కొత్త సవాళ్లు ఎదురవుతాయని అన్నారు. ఎన్నికల బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, సిబ్బంది డిప్లాయ్ మెంట్, కేంద్ర బలగాలతో సమన్వయం తదితర అన్ని అంశాలపై కృషి చేసిన సంబంధిత అధికారులను ఆయన అభినందించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్‌లో ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులను సీపీ ఆదేశించారు. నివాసాలలో, హెూటళ్లు, లాడ్జీలలో స్థానికేతరులు బస చేయకుండా చూడాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులతో మాట్లాడుతూ సీపీ మొహంతి పలు అంశాల గురించి వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకునేలా స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు కోసం భద్రత కల్పించాలని ఉద్ఘాటించారు. ఈ విధమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం వల్ల ఎన్నికల నిర్వహణ మరింత సులభతరం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పర్యవేక్షణలో సీపీ అవినాష్ మొహంతి వెంట బాలానగర్ ఇంచార్జ్ డీసీపీ కోటి రెడ్డి, ఐపీఎస్, అడిషనల్ డీసీపీ (ఎస్బి) రవి కుమార్, బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సనత్ నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ పట్టణంలో విస్తృత తనిఖీలు నిర్వహించిన జిల్లా పోలీస్ స్పెషల్ టీమ్స్.




**కోదాడ నవంబర్ 11 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ : డిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల సంఘటన సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసు శాఖ భద్రత చర్యల్లో భాగంగా కోదాడ పట్టణంలో జిల్లా పోలీస్ భద్రతా విభాగం పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరుల భద్రతా కు అధికప్రదన్యం ఇస్తూ ఈతనికీలు చేశారు. తనిఖీల్లో పాల్గొన్న డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసు. బస్టాండ్, కూరగాయల మార్కెట్, షాపింగ్ మాల్స్ వద్ద విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు బస్సులు, ప్రయాణికుల లగేజీ అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు నివారణ కోసం విస్తృతమైన ఈ తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులు లాడ్జ్ ల నందు వసతి ఇవ్వవద్దు అని కోరారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్, పేలుడు పరదర్థాలు గుర్తించే డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేశారు.

# దేవరకొండ ప్రభుత్వ పెన్షనర్స్ భవన నిర్మాణమునకు విరాళము అందజేత



**దేవరకొండ టౌన్ నవంబర్ 11 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ భవన నిర్మాణమునకు మంగళ వారం రోజు తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించుటకు వచ్చిన పెన్షనర్స్ శ్రీమతి కోన యాదమ్మ తన కోడలు శ్రీమతి కోన శెశికళతో కలిసి భవన నిర్మాణ నిధికి రూ. 10,116 విరాళం ప్రకటించి రూ. 2,000 అందజేసినారు మరియు రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ సపావత్ నందులాల్ రూ. 5,000 భవన నిర్మాణ నిధికి కార్యదర్శి, కోశాధికారి అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య లకు అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సంఘం సభ్యులు భవన నిర్మాణమునకు విరాళాలు అందజేయడం సంతోషాన్ని కలిగిస్తుంది అన్నారు. త్వరలో పూర్తిచేసి వాడుకలోకి తెస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య,జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, కార్యనిర్వాహాక కార్యదర్శి మహమ్మద్ యూసఫ్ షరీఫ్, గుమ్మడవల్లి కోటయ్య, తాడూరు సత్యం,అలంపల్లి శ్రీనివాసులు, మౌలానా, బొల్లెద్దు లక్ష్మయ్య,కర్నాటి సత్యనారాయణ, లక్ష్మనాచారి తదితరులు పాల్గొన్నారు..



# వెంగళరావు నగర్‌లో పోలింగ్ బూత్ లను సందర్శించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, నవంబర్ 11 (క్రైమ్ మిర్రర్) :**టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని వెంగళరావునగర్ మధుర నగర్ లలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఉప ఎన్నిక ఓటింగ్ సరళి ఆయన పరిశీలించారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లతో ఆయన మాట్లాడారు. ఓటింగ్ సమయంలో ఏమన్నా ఇబ్బందులు ఎదుర్కొన్నారా అంటూ వారిని ప్రశ్నించారు. పార్టీ కార్యకర్తలకు ఓటు వేసే విషయంలో అవసరమైన సలహాలు సూచనలు అందజేశారు. పార్టీకి చెందిన ఓట్ల తో పాటు తటస్థ ఓట్లను పార్టీకి పడేలా చూడాల్సిందిగా కార్యకర్తలకు ఆయన సూచించారు. మొత్తం మీద ఉపఎన్నిక సజావుగా, శాంతియుత వాతావరణంలో ముగిసేలా పార్టీ కార్యకర్తలు కృషి చేసినందుకు ఆయన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, కృష్ణ రాజపూత్ ,ప్రకాష్, అస్లాం ,రాజు తదితరులు ఉన్నారు.

# జాగృతి చీఫ్ కల్వకుంట్ల కవితకు ఆహ్వానం పలికిన బీసీ సంఘం నాయకులు...

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్...

**దేవరకొండ టౌన్ నవంబర్ 11 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ నియోజకవర్గం లో ఉన్నటువంటి ముదిగొండ చౌరస్తాలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వాన స్వాగతం పలికారు ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కవితకు 42% బీసీ రిజర్వేషన్లు విద్యా ఉద్యోగం రాజకీయ రంగంలో మాకు మద్దతుగా ఉంటూ రిజర్వేషన్ సాధించేవరకు మీ సహాయ సహకారాలు ఉండాలని కోరారు తర్వాత ఆమె వెంట కొమ్మేపల్లి గ్రామంలో ఉన్నటువంటి గిరిజన బాలుర స్కూళ్లకు వెళ్లి ఆమెతోపాటు స్కూళ్లలో ఉన్న పలు సమస్యలపై చర్చించి పాలుపంచుకున్నారు ఈ కార్యక్రమంలో చొల్లేటి భాస్కరాచారి రెడ్డి కోటేశ్వరరావు కూరెళ్ళ కృష్ణమాచారి, సిరిగద్దె విఠలాచారి వరికుప్పల శీను పున్న వెంకటేష్ అప్పం వీరయ్య గడ్డం బిక్షమయ్య పున్న బిక్షమయ్య భాషా నాయక్ పాల్గొన్నారు



# మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో మరియు ఇటికాలలోని తెలంగాణ మోడల్ స్కూల్లో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ మమతా జగన్నాథ్ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజలకు మరియు గ్రామ పెద్దలకి బాలవివాహంపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఇటికల్లోని మోడల్ స్కూల్లో పిల్లలకి బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం -2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని,గ్రామపంచాయతీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యలను గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే 18 సంవత్సరాల లోపు



బాలబాలికలకి రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ 100, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం 112, మహిళల కోసం 181 సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శ్రావణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ విలేజ్ స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్. బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేష్ మరియు గంగాధర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సంతోష్,టీచర్స్ మరియు అంగన్వాడి టీచర్స్, గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## రైతులకు పారదర్శకంగా, సకాలంలో చెల్లింపులు చేయాలి

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** రైతులకు పారదర్శకంగా, సకాలంలో చెల్లింపులు చేయాలి చెయ్యాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడి, వారికి అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. మొక్కజొన్న సేకరణ కేంద్రంలో రైతుల నుండి సేకరించిన మొక్కజొన్న నిల్వల నాణ్యతను స్వయంగా పరిశీలించి, కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదా అనే అంశాన్ని పరిశీలించారు. తేమశాతం (moisture content ) యంత్రం సహాయంతో పరీక్షించి, పంట నాణ్యతను అంచనా వేశారు. కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం ప్రమాణాలు సరిగ్గాపాటించ బడుతున్నాయా లేదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలను సమీప ప్రాంతాల్లో మరింత అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడా అన్ని వసతులను అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతులు మార్కెట్ యార్డుకు తెచ్చిన పంటను నిల్వ చేయడంలో లేదా తరలించడంలో సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రవాణా సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని,



రవాణా వ్యవస్థ సజావుగా సాగేందుకు ట్రాక్టర్ల మరియు లారీలు అందుబాటును సమీక్షించాలని అధికారులు సూచించారు. పంట తేమ శాతం, నాణ్యత ప్రమాణాలపై సిబ్బంది స్పష్టమైన అవగాహనతో పని చేయాలని, రైతులకు తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రైతులు కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం వేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర కాలయాపనతో రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్న ఆన్లైన్ వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో పారదర్శకతను కాపాడుతూ, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మార్క్ ఫెడ్ అధికారులు తహసీల్దార్ ఇబ్రహీం, తదితరులు ఉన్నారు.

## అన్నా మెమోరియల్ పాఠశాలలో బ్లూ అండ్ రెడ్ డే వేడుకలు

**చౌటుప్పల్.నవంబర్ 11. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రం హనుమాన్ నగర్ లోని అన్నా మెమోరియల్ హై స్కూల్ లో నవంబర్ 10,11 తేదీలలో "శాంతి- ప్రశాంతత" "ఆరోగ్యంగా తిని బలంగా ఉండండి" అనే థీమ్స్‌తో బ్లూ డే, రెడ్ డే వేడుకలను మంగళవారం పాఠశాలలో ఉత్సాహంగా నిర్వహించారు. ఆధారిత సాంస్కృతిక కార్యక్రమాలు, క్రాఫ్ట్స్, పోటీలు, గేమ్స్‌లో పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ వేడుకలతో పాఠశాల ఆవరణం ఆనందోత్సాహంతో మార్మోగింది. సందర్భంగా పాఠశాల చైర్మన్ ఫాథర్ చినప్పరెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో




పాటు, ఆనందదాయకమైన విద్యా వాతావరణాన్ని కల్పిస్తాయని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషిని ఆయన ప్రశంసించారు. బ్లూ, రెడ్ డే వేడుకలు పాఠశాల సమగ్ర విద్యా విధానానికి ప్రతిబింబంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## గచ్చుబావి శుభ్రత కోసం స్వచ్ఛందంగా తరలిన యువత

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పట్టణంలోని శతాబ్దాల చరిత్ర గలిగిన గచ్చుబావి చాలాకాలంగా పాడుబడి ఉంది. పూర్తిగా మట్టితో కూరుకుపోయి చెత్తాచెదారంతో శిథిలావస్థలో గత వైభవం కోల్పోయి దీనావస్థలో ఉన్న గచ్చిబావికి పూర్వవైభవం తెచ్చే దిశగా పాటుపడాలని స్థానిక యువకులు సంకల్పించారు. అందులో భాగంగా ఈరోజు వివిధ హిందూ సంఘాలు స్థానిక యువజన సంఘాలతో సమావేశం ఏర్పరచుకొని రేపటి నుండి అంటే బుధవారం ఉదయం 6-7 నుండి ప్రతిరోజు ఒక గంట కేటాయించి స్వచ్ఛందంగా గచ్చుబావిని శుభ్రపరచుకోవాలని నిర్ణయించుకున్నారు ఈ కార్యక్రమానికి స్థానిక యువతీ యువకులు పట్టణ పుర ప్రముఖులు అందరు కూడా పెద్ద ఎత్తున తరలిరావాలని గచ్చు బావి అభివృద్ధి కమిటీ వారు కోరుతున్నారు.

## సాహిత్య సమరయోధునికి నివాళులర్పించిన : చేకూరి గణేష్

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర గీతం కవి రచయిత సాహిత్య శిఖరం జీవితాంతం పేద ప్రజల కోసం కవి రచయిత గాయకుడిగా ఎన్నో రచనలు చేసి పాడినటువంటి సాహిత్య సమరయోధుడు డాక్టర్ అందెశ్రీ మరణం పేద ప్రజలకు తీరనిలోటు ఈరోజు ఘట్కేసర్ లో జరిగిన అంత్యక్రియల లో పాల్గొని పార్థివ దేహానికి పూలమాలలు వేసి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క తో కలిసి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో ఎర్రుపల రాకేష్ మాచర్ల బిక్షం, ఏర్పుల దామోదర్, ఏర్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన షీ టీం పోలీసులు

**క్రైమ్ మిర్రర్. నారాయణపేట జిల్లా ప్రతినిధి:** నారాయణపేట జిల్లా నర్వ మండలం, ఉందేకోడు గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోలి విద్యార్థులకు షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ రాంగ్ కాల్స్ రాంగ్ మెసేజ్ లు మొదలగు సమస్యలపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు జ్యోతి, కవిత లు మాట్లాడుతూ... మహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం %అశీ% 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు అలాగే %ాాుఖ% మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకి పనిచేస్తుంది. మానవ అక్రమ రవాణా చేసి %శితీస్త్రుఖంం% అమ్మడం, వెట్టిచాకిరీ చేపించడం, వ్యభిచారం, %ఎష్ట్రఅశ్రీస ఝతీతీఋుస్త్రవం%



చేపించడం జరుగుతుంది. ఇలాంటివి జరగకుండా %ాాుఖ% పనిచేస్తుంది అని తెలిపారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణ చదువుపై శ్రద్ధ కలిగి ఉండాలని చిన్నప్పటినుండి బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చు అని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు బాలరాజు , చెనప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పోరాడే కమ్యూనిస్టులకు అధికారం ఇవ్వండి




**-జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** సిపిఎం పార్టీ పరిపాలిస్తున్న కేరళ రాష్ట్రంలో పేదరికం లేకుండానిర్మూలించిందని మరి దేశంలో సిపిఎంకు ప్రజలు అధికారం ఇస్తే దేశమే పేదరికంలెని దేశంగా మారుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు.సోమవారం రాత్రి వర్కట్పల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ గూడూరు బుచ్చిరెడ్డి పేరుతో నిర్మించిన స్మారక భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సిపిఎం పార్టీ అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రం నేడు పేదరికంలేని రాష్ట్రంగా దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.ఆ రాష్ట్రంలో సిపిఎం పార్టీ ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతుందని 100 శాతం విద్యను సాధించి పెట్టిందన్నారు. అందరికీ ప్రభుత్వ వైద్యం,ఇల్లుతో పాటు ఉపాధిని కల్పిస్తుందన్నారు.దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాలు కాని మరొక రాష్ట్రం కానీ ప్రభుత్వ విద్యా వైద్యంతో పాటు పేదరికంలోని రాష్ట్రాలుగా మారుస్తామని చెప్పే దమ్ము ధైర్యం ఉందా అని అన్నారు.ఈ రకంగా కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో పేదరికం లేకుండా చేస్తే దేశంలో కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే దేశమే మారిపోదా అని ప్రశ్నించారు,ప్రజల ఓట్లతో గెలిచిన పాలకవర్గ పార్టీలు బిజెపి,కాంగ్రెస్, బిఆర్ఎస్,ఏవైనా ఓటు రాజకీయాలు తప్ప ప్రజల సంక్షేమము అభివృద్ధి కోసం పని చేయవని వాటి విధానాలను ప్రజలు అర్థం చేసుకోవాలని ప్రజల కోసం పోరాడే కమ్యూనిస్టులకు అధికారం అప్పచెప్పాలని వారు పిలుపునిచ్చారు.సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం దశాబ్దాలుగా పోరాడుతుందని ప్రజలు డబ్బు మద్యం రాజకీయాలకు ప్రలోభ పడడం ద్వారా ప్రజా సమస్యల్ని పరిష్కరించే పాలకులు ఎన్నిక కావడం లేదన్నారు.ఈ ప్రాంతంలో త్రిబుల్ ఆర్ రోడ్డు పేరుతో పేద రైతుల భూములను ప్రభుత్వం అక్రమంగా గుంజుకునే కుట్రలు చేస్తుందన్నారు, కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే విధంగా పేదల భూములను కారు చౌకగా,గుంజుకోవడానికి సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నిర్వాసితులు పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.ఈ సభకు సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా సిపిఎం రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,గణపతి రెడ్డి,సీనియర్ నాయకులు కోమ్మిడి లక్ష్మారెడ్డి,మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, వాకిటి వెంకటరెడ్డి, మండల నాయకులు దుబ్బ లింగం,కవిడే సురేష్,భీమనబోయిన జంగయ్య,వేముల నాగరాజు,దొడ్డి బిక్షపతి,నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి,చేగూరి నరసింహ, ఆకుల మారయ్య, మాడుగుల వెంకటేశం,రొండి మల్లేశం,గోగు కిష్టయ్య, రోండి రాములు,చేగురి రాములు,మాడుగుల లచ్చయ్య,కళ్లెం విజయలక్ష్మి,మెట్టు లక్ష్మమ్మ,మాడుగుల కృష్ణవేణి,సిర్పంగి స్వప్న, పాల్గొన్నారు.



## పర్మిషన్ లేకుండా గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత: మరికల్ ఎస్సై రాము

**క్రైమ్ మిర్రర్. నారాయణపేట జిల్లా ప్రతినిధి:** నారాయణపేట జిల్లా మరికల్ పట్టణ టౌన్ లోని వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, కర్ణాటక రాష్ట్రం నుండి షాద్నగర్ వైపు వెళు న్న %ణజవీ% వాహనంలో ఎలాంటి పర్మిషన్ లేకుండా గోవులను తరలిస్తున్నందున మరికల్ పోలీసులు పట్టుకొని తనిఖీ చేసి విచారించగా %ణషఎ% వాహనంలో 8 ఎద్దులు, 5 గోవులు, 1 గేదె ఉన్నట్లు గుర్తించమని వాటికి ఎలాంటి పర్మిషన్ లేదు అని కర్ణాటక రాష్ట్రం గంగావతి గ్రామానికి చెందిన వాహన డ్రైవర్ రామన, యజమాని ఖలీం లపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని మరికల్ ఎస్ఐ రాము తెలిపారు. పట్టుబడిన గోవులను నర్వ మండలంలోని శంకర్లింగం గోశాలకి తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గోవులను ఎలాంటి అనుమతి లేకుండా తరలించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గారు హెచ్చరించారు.

## జాతీయస్థాయి యోగా పోటీలకు రోజ్ బడ్స్ విద్యార్థులు ఎంపిక

**చౌటుప్పల్.నవంబర్ 11. క్రైమ్ మిర్రర్:** యోగ సాధన చేయటం వలన ఆరోగ్యంతో పాటు , ఆత్మవిశ్వాసం పెరుగుతుందని రోజ్ బర్డ్స్ ప్రధానోపాధ్యాయురాలు బేగంజాని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని రోజ్ బడ్స్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి యోగ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బేగంజాని తెలిపారు. గత నెల అక్టోబర్ 12న రోజు బర్డ్స్ పాఠశాల విద్యార్థులు ఆదియోగ పరమేశ్వర యోగ ఫౌండేషన్, గ్లోబల్ అథ్లెటిక్స్ యోగ స్పోర్ట్స్ ఫెడరేషన్ భారత్ వారు సంయుక్తంగా నిర్వహించిన నాలుగవ రాష్ట్రస్థాయి యోగ పోటీలలో పాల్గొని 6 బంగారు పతకాలు, 10 వెండి పథకాలు గెలుచుకున్నారని ప్రధానో పాధ్యా యురాలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు వచ్చేనెల డిసెంబరు 27, 28 తేదీలలో వెస్ట్ బెంగాల్ లోని నేచర్ చెడునాథ్ హై స్కూల్ ఏ ఎం టి ఏ హౌరాలో జాతీయస్థాయి యోగ క్రీడా పోటీలలో పాల్గొంటారని సంతోషం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి యోగ పోటీలకు ఎంపికైన విద్యార్థుల్లో ఎం రాకేష్, జి ఉమేష్, ఎల్ లితిక్ ప్రియాన్, అన్విక్ష, సాత్విక్ రెడ్డి, ఎం అఖిల్ జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బేగంజాని మాట్లాడుతూ... త్వరలో జరగనున్న జాతీయ స్థాయి యోగ క్రీడ పోటీల్లో విద్యార్థులు అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపిక కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ రానున్న జాతీయ పోటీలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

